వర్షం సమాచారం

● **వైరా:** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వైరా రిజర్వాయర్ నీటిమట్టం 21 అడుగులకు చేరింది. 20 వేల క్యూసెక్కుల నీరు రిజర్వాయర్ నుంచి ప్రవహిస్తోంది. సోమవరం గ్రామంలోని నల్లచెరువు ప్రవాహంతో 30 ఇళ్లు జలమయమయ్యాయి. సుమారు 200 ఎకరాల్లో వరిపొలాలు నీటమునిగాయి. స్థానిక ఏపీఆర్ఎస్ బాలికల పాఠశాల ఆవరణ వరద నీరు భారీగా చేరింది.

● **సత్తుపల్లి:** బేతుపల్లి పెద్దచెరువు 17 అడుగలకు చేరటంతో అడుగుమేర అలుగుపారుతుంది. చెరుకుపల్లి వాగు, కాకర్లపల్లి వంతెన వద్ద వరద పోటెత్తటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

● **ఏన్కూరు:** మండల పరిధిలోని జన్నారం, రేపల్లెవాడ, మేడేపల్లి, మూలపోచారం గ్రామాల్లోని వాగులు పొంగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

● **వేంసూరు:** మండలంలోని ఎర్రగుంటపాడు యానాదుల కాలనీలోకి నీరు చేరడంతో పునరవాస కేంద్రానికి తరలించారు. కట్లేలేరు, తమ్మేలేరు, ఎదుళ్లవాడు, ఉప్పువాగు, ఒట్టివాగులు ప్రవాహానికి వరి పొలాలు నీటి మునిగాయి.

● **కొణిజర్ల:** మండలంలోని తుమ్మలపల్లి-అన్నవరం, కొణిజర్ల-మల్లుపల్లి, తీగలబంజర వద్ద పగిడేరు ఉధృతంగా ప్రవహించడంతోసుమారు 12 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఖమ్మం కొత్తగూడెం పల్లిపాడు రోడ్డులో అధికారులు వాహనాలను నిలిపి వేశారు.

● **తల్లాడ:** మండలంలోని అన్నారుగూడెం, తల్లాడ, బిల్లుపాడు, మల్లవరం, పినపాక, మిట్టపల్లి, రెడ్డిగూడెం గ్రామాల్లో పంట పొలాలు వరదనీటిలో మునిగిపోయాయి. బిల్లుపాడు-రామచంద్రాపురం, వెంగన్నపేట-నూతనకల్, పినపాక-వెంకటాపరం మంగాపురం-గొల్లగూడెం, రంగాపురం-కలకొడిమ గ్రామాల మధ్య వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి.

● **వైరారూరల్:** వైరా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వైరా నది అనుసంధానంగా ఉన్న చప్టాలు మొత్తం నీట మునిగాయి. స్నానాల లక్ష్మీపురం-కేజీసిరిపురం గ్రామాలకు, దాచాపురం-గన్నవరం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా నెమలి-గన్నవరం గ్రామాల మధ్య నది పరవళ్లు తొక్కడంతో అధికారులు దాచాపురం, గన్నవరం గ్రామాల మీదుగా ఏపీ వెళ్లేందుకు రాకపోకలను నిలిపివేశారు.

● **చింతకాని:** మండలంలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన మల్లిక అను గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతుండగా ఖమ్మం ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు పందిళ్లపల్లి వద్ద ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా మండల వైద్యాధికారి ప్రసవం చేశారు. మత్కేపల్లిలో గచ్చుబంధానికి గండి పడటంతో వరద ఉధృతికి పంట పొలాలు నీటమునిగాయి.

● **కల్లూరురూరల్:** మండలంలోని ఇటుకరాల చెరువుకు గండి పడటంతో అధికారులు హుటావుటిన చేరుకుని గండి పూడ్చివేశారు. తూర్పులోకవరం వాగు ప్రమాద స్థాయిలో పొంగటంతో పడమరలోకారం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

● **ముదిగొండ:** మండలంలోని చిరుమర్రి, మేడేపల్లి, కట్టకూరు, గంధసిరి, వల్లబి, న్యూలక్ష్మీపురం, పెద్దమండవ, వల్లాపురం, గ్రామాలకు రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. యడవల్లిలక్ష్మీపురం వద్ద సాగర్‌కాలువకు గండిపడే ప్రమాదముందని అధికారులు అప్రత్తమయి చర్యలు తీసుకున్నారు.

● **కారేపల్లి:** కారేపల్లిలోని మద్దులవాగు ఉధృతంగా ప్రవహించటంతో..కారేపల్లి-మాధారం, కారేపల్లి-ఇల్లందు రహదారిల పై వరద ప్రవహించటంతో వాహనాల రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

● **పెనుబల్లి:** మండలంలోని లంకసాగర్ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌తో అన్ని చెరువులు, కుంటలు పరవళ్ళు తొక్కుతు అలుగులు పారాయి. విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారిపై మండల పరిధిలోని బయ్యన్నగూడెం వద్ద భారీగా వరద నీరు ప్రవహించడంతో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో రోడ్డు డివైడర్లను పగలగొట్టి నీటిని తొలగించారు. ఈ మేరకు కొన్ని గంటల పాటు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు.

క్లుప్తంగా..

ఆర్టీసీకి రూ.8 లక్షలు నష్టం

సత్తుపల్లిటౌన్: తుఫాన్ ప్రభావంతో పలు సర్వీస్‌లను సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి రద్దు చేయటంతో ఆదివారం రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి డిపో నుంచి విజయవాడ, అన్నపురెడ్డిపల్లి, హైదరాబాద్, తిరువూరు రూట్లలో రహదారులపై వరద ప్రవాహం ఉండటంతో 30 సర్వీస్‌లను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

బోరు నుంచి ఉబికివస్తూ..



కొణిజర్ల: మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన ఎ. నరసింహారావు అనే రైతుకు చెందిన వ్యవసాయ మోటర్ నుంచి నీరు దానంతట అదే ఉబికి పైకి వస్తోంది. బోరు మోటర్ వేయకుండానే నీరు వస్తుండటంతో పలువురు వింతగా చూస్తున్నారు.

కొణిజర్ల: తీగలబంజర వద్ద రహదారిపై వరద చేరడంతో నిలిచిన రాకపోకలు





మధిర: మధిర పట్టణాన్ని చుట్టుముట్టిన వరద



వైరా: నీటమునిగిన వరి పొలాలు

సత్తుపల్లి: అలుగుపారుతున్న బేతుపల్లి చెరువు





వైరా రూరల్: స్నానాల లక్ష్మీపురం వద్ద వైరా నది ఉధృతి..



సత్తుపల్లిరూరల్: చెరువుపల్లి-కిష్టారం రోడ్డుపై ప్రవహిస్తున్న వాగు

అంతా.. అతలాకుతలం..

ముంచెత్తిన వాన..
జనజీవనం అస్తవ్యస్తం

- పొంగుతున్న వాగులు.. చెరువులకు గండ్లు
- రాకపోకలు నిలిపివేత
- పంట పొలాల్లో, ఇళ్లల్లోకి చేరిన వరదనీరు
- కూలిపోయిన శిథిలావస్థలోని ఇళ్లు, నిర్మాణాలు

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం అస్తవ్యస్తమైంది. ఈ మేరకు ఆదివారం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. వాగులకు వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులకు సైతం గండ్లు పడ్డాయి. చప్టాలు, బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలను నిలిపివేశారు. పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, నిర్మాణాలు కూలిపోయాయి. మిర్చి, పత్తి, వరి పొలాల్లోకి నీరు చేరడంతో పంటలు పూర్తిగా మునిగిపోయాయి. విద్యుత్‌స్తంభాలు నేలవాలిపోవడంతో కరెంట్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజల్ని అప్రమత్తం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చప్టాల వద్ద ట్రాక్టర్లు, ముళ్ల కంప అడ్డు పెట్టి రాకపోకలు బంద్ చేశారు. పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి వరద బాధితుల్ని తరలించారు. – సాక్షి నెట్‌వర్క్



వైరా: నీటమునిగిన ఇందిరమ్మ కాలనీ



వరద నీటిలో వైరా ఏపీఆర్ఎస్ బాలికల పాఠశాల



కొణిజర్ల: రాకపోకలు నిలిపివేస్తున్న పోలీసులు





ఏన్కూరు: నీట మునిగిన మిరప తోట, రేపల్లెవాడ- నాచారం మధ్య వాగు ఉధృతి



వేంసూరు: నీట మునిగిన వరిపొలాలు





ముదిగొండ: ఇళ్లలోకి చేరిన వరదనీరు, ఉప్పొంగుతున్న వాగు





కల్లూరురూరల్: ఇటుకరాల చెరువుకు పడిన గండి, చెరువును తలపిస్తున్న వరిపొలాలు



సత్తుపల్లి: ఖమ్మం జాతీయ రహదారిపై..





వైరారూరల్: గరికపాడులో నీట మునిగిన పత్తి, గన్నవరంలో ఏపీ వైపు నిలిపివేసిన రాకపోకలు





తల్లాడ: బిల్లుపాడు-రామచంద్రాపురం మధ్య వాగు, అన్నారుగూడెంలో ఇంటిలోకి చేరిన నీరు



కారేపల్లి: కారేపల్లి-ఇల్లెందు రోడ్డులో..





ఎర్రుపాలెం: మీనవోలు రోడ్డుపై పొంగుతున్న కట్లేరు, నీట మునిగిన వరిపొలాలు



చింతకాని: మత్కేపల్లి గచ్చు బంధానికి పడిన గండి



మత్కేపల్లి వద్ద మున్నేరు ఉధృతి



వర్షానికి కూలిన ఇల్లు





పెనుబల్లి: ఇళ్లలోకి చేరిన వరద నీరు, జాతీయ రహదారిపై నిలిపివేసిన రాకపోకలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూరు: వర్షాల దృష్ట్యా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి సూచించారు. ఈ మేరకు మండలంలని కందుకూరు, దుద్దెపూడి, లింగపాలెం, కుంచపర్తి గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ఆదివారం అమె పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పారు. వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలు సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, గొర్ల వెంకటప్పరెడ్డి, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



నీట మునిగిన ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

అన్ని రకాల వసతులు కల్పించాలి



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వైరా: పునరావాస కేంద్రంలోని ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదేశించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ముంపుపకు గురైన పలు వార్డుల ప్రజలను ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడకు తరలించారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదివారం రాత్రి పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ చింతల వేణు, ఎస్సై ఏ. వంశీకృష్ణ భాగ్యరాజ్, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, సీతారాములు, పమ్మి అశోక్, సూర్యదేవర శ్రీధర్, కృష్ణారావు, కొప్పురావూరి శబరినాథ్, పణితి శ్రీను, చిన్న హుస్సేన్ పాల్గొన్నారు.

అన్నదానం

మధిర: వరద ప్రభావంతో మధిర పట్టణంలోని వందపడకల ఆస్పత్రిలో తలదాచుకుంటున్న హనుమాన్ కాలనీవాసులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆదివారం అన్నదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, నాయకులు పారుపల్లి విజయ్, అనిల్ కుమార్ నెహ్రూ, వెంకటరెడ్డి, టీవీ రెడ్డి, నాగార్జున, తూమాటి నవీన్ రెడ్డి, సందీప్, రామకృష్ణ ఉన్నారు.



అన్నదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఆందోళన వద్దు.. ఆదుకుంటాం..

- వరద బాధితులతో డిప్యూటీ సీఎం భట్టి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల పర్యవేక్షణ

మధిర: లోతట్టు ప్రాంతాల ప్రజలను మధిర వందపడకల ఆస్పత్రిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయగా శనివారం అర్ధరాత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడకు చేరుకున్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం..

వరద ప్రభావంతో అతలాకుతలమైన మధిర పట్టణాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలియతిరిగారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించి బాధితులకు భరోసా కల్పించారు. స్థానిక వైఎస్సార్ చౌరస్తాలో నాలా ఆక్రమణకు గురికావడంతో రైల్వే గేట్ వరకు వరద పోటెత్తుతుందని కాంగ్రెస్ నాయకులు భట్టి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే కమిషనర్ షఫీ ఉల్లాను పిలిచి ఆక్రమణకు గురైన నాలాను వెంటనే సరి చేయాలని ఆదేశించారు. సుందరయ్య నగర్‌లోకి ప్రవేశించే రోడ్డు వద్ద లోతైన గుంట ఏర్పడి సంవత్సరం కావస్తుందని స్థానికులు భట్టికి వివరించగా కమిషనర్‌తో రేపటిలోగా గుంటను పూడ్చడంతో పాటు ఆక్రమించిన నాలాను తొలగించాలని ఆదేశించారు. తహసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో మాట్లాడి ఎంతమంది అధికారులు రాలేదని అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఫోన్‌లో ఆదేశించారు. విపత్తు సమయంలో అందుబాటు లేకపోతే ప్రజలకు సేవలు ఎలా అందిస్తారని అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఆక్రమణకు గురైన నాలాను పరిశీలిస్తున్న భట్టి



వైరా: ఇందిరమ్మ కాలనీ వద్ద..

వరద ఉధృతి పరిశీలన...

వైరా: మధిర నుండి వస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నల్ల చెరువు ఉధృతిని స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, ఏదునూరి సీతారాములు, యూత్ కాంగ్రెస్ పమ్మి అశోక్ ఉన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు వద్ద కట్లేరు వరదను భట్టి పరిశీలించారు. వరదల పరిస్థితిపై అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవానీపురంలో వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మకు బోనాలు



సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేటలో..



తల్లాడ: మంగాపురంలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు

సత్తుపల్లిటౌన్/ తల్లాడ: శ్రావణమాసం చివరి ఆదివారం కావటంతో భక్తులు ముత్యాలమ్మకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ముత్యాలమ్మకు కోళ్లు, మేకలతో మొక్కులు చెల్లించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వర్షం అయినా లెక్క చేయకుండా డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి బోనం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.